స్థానిక వ్యవసాయ కళాశాల ప్రిన్సిపాలు శ్రీ కె. గోవిందరావు మాట్లాడుతూ వ్యవసాయంలో పైపు న్యాయాన్ని విశేషాన్ని ప్రదర్శించే రైతులను రోటరీ గౌరవించాలని అన్నారు. శ్రీ వి. దక్షిణామూర్తి వందన సమర్పణ చేశారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

ప్రణాళికలశాఖ (ప్రాజెక్ట్స్ విభాగము)

గోదావరి వ్యాలి సర్కిల్ - పోచంపాడ్ ప్రాజెక్ట్

టెండర్ ప్రకటన నెం 9/జి. వి సి నకు సవరణ

పోచంపాడ్ ప్రాజెక్ట్, అర్థన్ డ్యామ్ (లెఫ్ట్ ప్లాంక్) యొక్క టెండరు పనులకు (గొలుసు 14200 నుండి 17800 వరకు కుడియు గొలుసు 17800 నుండి 18600 వరకు అప్ స్ట్రీమ్ రిటర్నింగ్ వాల్ కట్టుట) టెండర్లు పిలువబడు తేది. 5-4-1968 వరకు పొడిగించి ఇందుమూలముగ ఈ క్రింది సవరణ చేయబడినది.

వివరము	టెండర్ నోటీసు నెం. 9/జి. వి. సి. 67-68 ప్రకారము	ప్రస్తుత సవరణ ప్రకారము
1. టెండరు పత్రముల కొరకు వినతి పత్రములు పిలువబడు చివరి తేది.	24-2-1968	25-3-1968
2. టెండర్లు పిలువబడు తేది సాయంత్రం 3 గంటల వరకు.	6-3-1968	5-4-1968

టెండరు పత్రములు తేది 25-3-1968 వరకు టెండరు పత్రములకొరకు వినతి పత్రములు వచ్చిన వెంటనే ఇవ్వబడును ఇతర నియమములు టెండరు పత్రమున నెం. 9/జి వి. సి/67-68 ప్రకారమే యుండును.

సం॥ డి. సత్యనారాయణ
6-3-68
సూపరింటెండింగ్ ఇంజనీయర్

గోదావరి వ్యాలి సర్కిల్
పోచంపాడ్ ప్రాజెక్ట్

Kwicks

INSTANT SPARKLING DRINK TABLETS



Be quick with Kwicks

భారతదేశంలో ఇటువంటి రకాలలో ఇదే మొదటిది.

ఒకే ఒక టాబెట్‌ను ఒక గ్లాసుడు నీళ్లలో వేయండి, అంతే "డ్రింకు" సిద్ధమైనట్లే.

తక్షణం రుచికరమైన డ్రింక్‌టాబెట్ మీ అభిరుచికి సరిపోయేవిధంగా ఆరెంజ్, లెమన్, పైనాపిల్, జామ్, రాస్పబెర్రీ, క్విన్‌సో మొదలైన వాటిలో లభిస్తాయి.

తయారు చేయువారు

స్పాట్ డ్రింక్ ప్రొడక్ట్స్

కృష్ణనగర్, కె.పి. (వి. కె) బరోడా

ఎ. అప్పాముదల్లి అండ్ కంపెని ప్రయివేటు లిమిటెడ్

హార్డ్‌వేర్, మిషన్ టూల్స్ అండ్ జనరల్ మర్చంట్స్

మిల్, మైనింగ్, రైల్వే అండ్ ఫ్యాక్టరీస్టోర్స్ సప్లయర్స్

5-1-447 నుండి 449, రాజీగంజ్, సికింద్రాబాద్-3 నందు

తంతి: NOTABLE ఫోన్: 74334

స్టాకిస్టులు

ఎకెంద- వియింటేగ్ బ్రష్‌లు.
అలోక్- స్టీల్ బిందె గొలుసులు.
చెర్క- స్టీల్ వైర్ బ్రష్‌లు.
డెల్టా- అంపింగ్ బిట్స్ అండ్ హోల్డర్లు.
ఎస్టోరి- లెదర్ బెల్టింగులు.
గాంజస్- సిప్పత్తి, మడిలా హెంప్‌రోప్స్.
గిడోర్- డి/ఇ. అండ్ రింగ్ స్పానర్లు సాకెట్ సెట్స్ అండ్ ఆలెన్ కీస్-స్క్రూ స్పానర్లు పైపు వెర్సింకీ మొదలగునవి.
గ్రిండ్‌వెల్- గ్రిండింగ్ విల్స్ ఇసర బాండెడ్ అబ్రాసివేలు.
జి. కె. డబ్ల్యు- బోల్ట్స్, నట్లు, రివెట్స్, వ్యాకేజ్ బోల్ట్స్ సెట్ స్క్రూలు మొదలగునవి.
హేస్టింగ్స్ అండ్ బిర్స్- హేర్ బెల్టింగ్స్
హిందుస్థాన్ ఫెరోడ్- ఎస్ బెస్టాస్ రోప్స్ క్లాత్ కేబులు. వాయింటేగ్ షీట్స్. బేక్ లైనింగ్స్ మిల్ బోర్డ్స్.
హిందుస్థాన్- ఇంజనీర్స్ స్టీల్ వైర్స్.
ఇట్ అండ్ అడిసన్- స్టెస్ట్ బెల్స్ రిమర్డు-టూప్ మిల్లింగ్ కట్టర్లు.
జాన్ ఒ- కాండ్ పేపర్లు ఎమరీ పేపర్లు ఎమరీ క్లాత్.
కె. ఎస్. బ్రాండ్- గాల్వనైజ్డ్ అండ్ స్టీమ్‌పైపు ఫిట్టింగులు.
కుమార్- వైర్డ్ కుర్చీలు.
లీచర్-ఎక్-ఎన్ ఎఫ్-గన్ మెటల్ వాటర్ అండ్ బాయిలర్ ఫిట్టింగులు
మాస్టర్- చేతి పనిముట్లు
నెబుల్ పోర్స్ ఎమ్. ఎస్. బ్రాస్ వుడ్ స్క్రూలు మిషన్ స్క్రూలు వాటర్ పిన్లు కెప్ కెక్స్ రివర్స్
స్కూ హెచెన్- స్టీల్ బాల్స్
ప్యారడైజ్- లెదర్ గేజులు
ఎస్. కె. ఎఫ్. బాల్ రోలర్ అండ్ టాపర్ బేరింగులు
శేషశాయి- స్టీల్ ఫ్లెక్సిబుల్ వైర్ రోప్స్
కాప్‌ట్రాకట్- హోక్ ఐ అండ్ బ్యాండ్ ఐ క్లేర్లు పర్యుయిలర్ రకపాలు
శివాజీ- కెంచి పైప్ అండ్ మిషన్ పైపులు
స్పీడ్- థ్రెడ్‌పుల్లీ క్లాప్స్
శక్తి- స్పిన్నింగ్ బాబర్లు
యు. ఎస్. ఎఫ్. కటింగ్ ప్లయర్లు కుర్చీలు మొదలగునవి
వారియర్ టూప్స్ అండ్ డెస్క్
వుల్స్ కంపాక్టర్ గ్యాసవానిర్మాణ పనిముట్లు పోర్టబుల్ ఎలక్ట్రిక్ డ్రిల్స్-గ్రిండర్లు కాంపర్లు

మరియు

వెల్డింగ్ పనిముట్లు, వర్షియన్ కొలత పనిముట్లు, డ్రాస్ అండ్ కావర్ రాడ్స్ షీట్స్, పైపులు, వైర్ పెట్టింగులు

గ్యారేజ్ పనిముట్లు మొదలగునవి

హెడ్ ఆఫీసు: బెంగుళూరు బ్రాంచి మద్రాసు

(NSA)

డాక్టరవండి

పోస్టు ద్వారా హోమియో తతి పరీక్ష ఎమ్. డి. హెచ్ డిప్లమా పొందండి. ఉచిత పాస్పోర్టు సులభ దర భాగ్యు చేయండి

HIND HOMEOPATHIC COLLEGE, (ABS), Sonepat (Hariyana).

ప్రకటన

హర్యానా రాష్ట్రం రోహతక్ జిల్లా కలెక్టరు గారి ఆదేశాల మేరకు గ్రామ పంచాయతీ ఘర్షణలు జరగకుండా మా కార్యాలయమునకు తేది. 20-3-1968 సాయంత్రం 4 గంటల వరకు కొందరు తీసుకొనబడును. అదే రోజు సాయంత్రం 4-30 గంటలకు పోలైన కొందరుదార్లు సమక్షమున వదరు కొందరు తెరువబడును. మరియు దరావత్తు చెల్లించిన రశీదు కొరకు అతపరచవలయును. మిగతా వివరములు మా కార్యాలయమునుండి ఆఫీసు వేళల్లో తెలుసుకొనవచ్చును.

ఎస్సెమెంట్ మొత్తము రు. 12000-00
తెల్పించవలసిన ధరావత్తు 600-00

సర్వేచు.
కలెక్టరు

(ఆర్. 5397)

ఇప్పుడే ప్రచురితమైనది

ఆంధ్ర ప్రదేశ్ టూవెలింగ్ అలవెన్స్ నిబంధనలకు గైడురచయిత: కె.రామణ స్వామి ఎ. ఎ. ఓ. ఎ జి. ఎ. పి. వెల రు. 4/- పోస్టేజి అదనం శ్రద్ధతో రచయిత చిరునామాకు వ్రాయండి. 6-3-609/5, ఆనందనగర్, హైదరాబాద్-4 (పరిశోత్త వివరణలు కూడా చేర్చబడినవి.)

(ఆర్. 4884)

ఏజంటు కావలెను

వెలకు రు: 175/ముందు రు: 800/- తరకు మరియు కమీషన్ పైన తమ విలాసమయంలో వస్త్ర ప్రశ్యాతి గాంచిన; బ్యూటీ ఎయిడ్స్ పౌడర్స్ పెస్టు క్రీమ్ స్టాపులు మొదలగు 60 రకాల వస్తువుల అమ్మి సంపాదించండి ఉచిత నిబంధనలు నమూనాకు అడగండి.

WILLIAM FRANK & CO. (INDIA), P.B. 1088 (ABS), DELHI-6.

కావలెను

1. ఫీల్డ్ లేబర్ వెల్ ఫేర్ ఆఫీసర్

అర్హతలు: విశ్వవిద్యాలయ పట్టభద్రుడు. మరియు ఆంధ్ర ప్రదేశ్ ఫ్యాక్టరీ నిబంధనల క్రింద ఆమోదించబడిన డిప్లొమా లేక డిగ్రీకూడా వుండాలి.

అనుభవము 1000 మందికి పైగా కార్మికులుండే ఫ్యాక్టరీలో 5 సంవత్సరాల అనుభవం అంతేగాక ప్రస్తుతం ఇటువంటి పదవిలోనే వుండాలి.

వేతనం: స్కేలు రు.600-40-1000 మరియు కష్టపని నిబంధనల క్రింద తదితర ప్రయోజనాలు.

2. లేబర్ వెల్ ఫేర్ ఆఫీసర్

అర్హతలు: విశ్వవిద్యాలయ పట్టభద్రుడు మరియు ఆంధ్ర ప్రదేశ్ ఫ్యాక్టరీ నిబంధనల క్రింద ఆమోదించబడిన డిప్లొమా లేక డిగ్రీకూడా వుండాలి.

అనుభవము 10000 మందికి పైగా కార్మికులుండే ఫ్యాక్టరీలో మూడు సంవత్సరాల అనుభవం.

వేతనం: స్కేలు రు. 325-20-425-25-600 మరియు కంపెనీ నిబంధనల క్రింద తదితర ప్రయోజనాలు.

దరఖాస్తులను పది రోజులలోగా జాన్స్ నెం. ఎ బి-7, కోఠి ఆంధ్ర భూమి చిరునామాకు పంపండి.

గుంటూరులో కొత్త రకం దోమల బాధ

(ఆంధ్రభూమి విలేకరి)

గుంటూరు మార్చి 10

గుంటూరులో గత నెల రోజులలో కొత్త రకం దోమలు ఈగలంత ఉన్నవి. వివరితంగా ఉంటూ ప్రజలకు భయాందోళనలు కలిగిస్తున్నవి. ఈ అంశాన్ని మునిసిపల్ హెల్త్ ఆఫీసరు శ్రీ కె. విశ్వనాథరావు దృష్టికి తేగా, డెయిలీ పారిశుధ్యం పూర్తిగా అమలు జరిగితే తప్ప ఈ దోమల బాధ తొలగదనీ, పూర్తిగా అమలు జరిగితే ఈ దోమలు గుడు పెట్ట లేవనీ, పదయినప్పటికి, ప్రస్తుతమున్న డెయిలుల్లో నీరు సరిగ్గా ప్రవహించటాలకి వీలు గా పర్చాట్లు చేయబడుచున్నవని అన్నారు. దోమలు పిల్లలుగా ఉన్నపుడే వానిని చంపడానికి గట్టిగ్గనే జరుగుచున్నదని తెలుస్తున్నది.

ఈ దోమలుగాక; మామూలుగా ఎల్లప్పుడు ఉండేదోమల వ్యాప్తి నివారణకై గత శాలుగు పంచాయతీలు గా ఒక గజకొండ ఆఫీసు క్రింద యూనిట్ పని చేస్తున్నది. కాని చెప్పకోదగిన ఫలితాలు కనబడటం లేదు.

ప్రజల సహకారం పూర్తిగా ఉంటే తప్ప, డెయిలీ పథకం పూర్తిగా అమలు జరిగితే తప్ప ఆరోగ్య సంబంధమైన పరిస్థితులు చక్కబడవేరవు. ఆరోగ్య విషయకంగా ప్రజలను విద్యావంతులుగా చేయడానికి ప్రత్యేకంగా ఒక హెల్త్ యూనిట్ నిరంతరం పనిచేస్తుంటాలనే సూచనను మునిసిపల్ హెల్త్ ఆఫీసరు శ్రీ కె. వి. సుబ్బారావు తెలియచేశారు.

కాసు సాయమ్మ హైస్కూలు నిర్వహణ సంఘం

(ఆంధ్రభూమి విలేకరి)

గుంటూరు మార్చి 10

శ్రీమతి కాసు సాయమ్మ హైస్కూలు (మన రాష్ట్ర) ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డిగారి తల్లి గారి పేర వెలకొల్పబడిన స్కూలు ఇది)నకు మాతనకార్యవర్గ అధ్యక్షులుగా ఎన్నికైన పదవాస్యులు, ధర్మకర్తలు శ్రీ మందిరాజు రఘుబాధరావు. తమ గౌరవార్థ మేర్పాటు చేసిన అభినందన సభలో మాట్లాడుచూ. ఈ సంస్థకు మూడుగదులు అను కట్టించి ఇవ్వగలమని వాగ్దానం చేశారు. వేదాంత వైద్యులు. శాస్త్రజ్ఞులు. సంస్కృతశాస్త్రవిధాన నిష్ణాతులు. జ్యోతిషశాస్త్రవేత్తలయిన శ్రీ గరికిపాటి లక్ష్మీనరసింహశాస్త్రి తమ మామగారి జ్ఞాపకార్థంగా. శ్రీమతి కాసుసాయమ్మ హైస్కూలునకు దాదాపు రు. 50వేలు ఖరీదుచేయు ఒక భాగాన్ని కట్టించి ఇస్తామని వాగ్దానం గావించారు.

ఈ సంస్థ ప్రారంభకులు. నిర్మాతలు అయిన శ్రీ దంటు కోదండరామయ్య ఈ సంస్థ 1966నుండి నెడుచుచున్న పురోగమనాన్ని వివరించి. ఇది ఇంకను అభివృద్ధికి కావడానికి ఆందరు అన్నివిధాల సంస్థ ప్రధానోపాధ్యాయులు. విద్యారంగానికి గత 25 సంవత్సరాలుగా సేవ చేస్తున్న జి. ఎస్. శర్మగారికి. మేనేజ్ మెంటు వారికి సహకరించాలని కోరారు.

ఇంకను పలువురు ప్రసంగించారు.

అనంతరం. పాఠశాల సాధించిన విజయాలను తెలియజేస్తూ ప్రధానోపాధ్యాయులు జి. ఎస్. శర్మగారు. ఈనాడు హైస్కూలులో దాదాపు 910 మంది బాల బాలికలున్నారనీ. ఇది స్థాపించి మూడు సంవత్సరాలే అయినా, దీని అభివృద్ధి మాత్రం గణనీయమైనదనీ అన్నారు.

అతిథులకు. శ్రీ నరసింహశాస్త్రి కుమారుని వివాహ సందర్భంగా అల్పాహార విందుపర్చాటయింది. శ్రీమతి కాసు సాయమ్మ హైస్కూలు మాతనకార్యవర్గ సభ్యులు. ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు హాజరయినారు.

రాష్ట్రంలోని మూడు గ్రామ సేవకుల శిక్షణ శిబిరాల మూసివేత

కర్నూలులో మంత్రి తోటరామస్వామి వెల్లడి

(ఆంధ్రభూమి విలేకరి)

కర్నూలు, మార్చి 10

రాష్ట్రపంచాయతీరాజ్ శాఖ మంత్రి శ్రీ తోటరామస్వామి ఈ నెల 6వ తేదీ ఉదయం ఇక్కడికి వచ్చారు.

అంతకుముందు ఆయన సంధ్యాల లోని గ్రామసేవకుల శిక్షణ శిబిరాన్ని తనిఖీచేసి సరిగా పనిచేయని గ్రామసేవకుల శిక్షణశిబిరాలను మూసివేయడం మంచిది అన్న అభిప్రాయాన్ని వ్యక్తంచేసారు.

ఇక్కడ జిల్లాపరిషత్తు కార్యాలయంలో జరిగిన జిల్లాపరిషత్తు సభ్యులు జిల్లా అధికారుల సంయుక్త సమావేశంలో రాష్ట్రమంత్రి శ్రీ తోట రామస్వామి ప్రసంగిస్తూ గోపన్నపాలెం, సంధ్యాల కావట్ల ప్రాంతాలలో ఏర్పాటైన గ్రామ సేవకుల శిక్షణ శిబిరాలను మూసివేయడం జరుగుతుందన్నారు. సుమారు ఐదువేలమంది గ్రామ సేవకులు రాష్ట్రంలోని వివిధ గ్రామాలలో పనిచేస్తున్నారని. వారి ఉద్యోగ హోదాను గ్రామ సేవకులు-గ్రూప్ పంచాయతీ అసిస్టెంటుగా మార్చుచేయడ మవుతుందని అన్నారు.

కర్నూలు జిల్లాలోని ఆలూరు తాలూకా గ్రామాలకు అనంతపురం జిల్లాలోని ఉరవకొండ తాలూకా గ్రామాలకు మంచినీటి సౌకర్యం కల్పించడానికై కోటికి పైబడిగా కాలుగు లక్షల రూపాయల మొత్తాన్ని కేటాయించినట్లు పంచాయతీరాజ్ శాఖ మంత్రి శ్రీ తోట రామస్వామి తెలిపారు.

ఆలూరుతాలూకాలోని గ్రామాలకు మంచినీటి పథకాన్ని కల్పించడానికి నిర్దేశించిన పథకాన్ని వెంటనే అమలుకు తీసుకొని ఒక సంవత్సరంలోగా దానిని పూర్తిచేయడం జరుగుతుందని ఆయన చెప్పారు.

కర్నూలుకు 18 మైళ్ళ దూరాన ఉన్న మంత్రాలయద్వారా మత్స్యపరిశ్రమ కేంద్రం సమర్థవంతంగా నిర్వహించడానికై ప్రభుత్వం నుండి ఆర్థికసహాయం లభించేటట్లు చూడవలసిందని కర్నూలు కలెక్టర్ కోరగా ఈ పరిశ్రమ కేంద్రానికి 70 వేల రూపాయల మొత్తం మంజూరు అయ్యేటట్లు చూస్తానని మంత్రి హామీ ఇచ్చారు.

కర్నూలు కడప కాలువ ఆయకట్టు ప్రాంతంలోని రైతులవ్యవసాయ అవసరాలను గమనించడానికి భూసార పరిశోధన కేంద్రాన్ని సంధ్యాలలో ఏర్పాటుచేయించ వలసిందని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి కర్నూలు జిల్లా పరిషత్తు అధ్యక్షుడు శ్రీ యం. లక్ష్మీశాంతారెడ్డి విజ్ఞప్తి చేశారు.

తర్వాత మంత్రి శ్రీ తోట రామస్వామి ప్రతిశాఖ విశేషరులతో మాట్లాడుతూ ఒక కాలూకాలోని రెండు పంచాయతీ సమితులమగాని అంతకు మించిగాని ఒకటిగాచేర్చి ఒక యూనిటుగా ఏర్పాటుచేసి ప్రతిపాదన పంపి ప్రభుత్వ దృష్టిలో లేదన్నారు. పంచాయతి సమితులను యూనిట్ గా రూపొందించవచ్చిన పాట నిర్వహణ ఖర్చులు కూడ తక్కువ అవకాశం ఉండదని ఆయన అన్నారు.

జిల్లా పరిషత్తు కార్యాలయంలో జరిగినపరామర్శలో జిల్లా కలెక్టర్ శ్రీ బి. కె. రావు. కర్నూలు జిల్లాపరిషత్తు అధ్యక్షుడు శ్రీ యం. లక్ష్మీశాంతారెడ్డి జిల్లా పరిషత్తు ఉపాధ్యక్షుడు శ్రీ పి. వి. సుబ్బారెడ్డి. శ్రీ యుతులు యస్. రఘురామిరెడ్డి ఐ. తిమ్మారెడ్డి. పి. లింగారెడ్డి, యం. భాస్కరరెడ్డి. పాలాది రామయ్య. పంచాయతీరాజ్ డిప్యూటీ డైరెక్టర్ హాక్, పంచాయతీరాజ్ సూపరింటెండెంట్ ఇంజనీరు శ్రీ టి. ఎన్. స్వామికూడ కలరు.

'ప్రవా' పత్రిక ఫొటోల పోటీలు

మాస్కో, మార్చి 10

"మన శకపు అంశాలు" అన్న శీర్షికతో 1968 ఛాయా చిత్ర పోటీల గురించి "ప్రవ్దా" సంపాదక వర్గం ప్రకటించింది.

మన కాలపు ఛాయా చిత్రాలకు అవసరాలయిన కవితపు అన్ని రంగాల కృషి. అధ్యయనం, పోరాటం ఆశాంతులు స్నేహం ప్రేమ, క్రీడలు. మనోరంజనయీ ఛాయా చిత్రాలకు ఇది వృత్తులుగా ఉండవచ్చును.

ప్రతి పోటీదారు ప్రవ్దా సంపాదక వర్గానికి యెన్ని ఛాయా చిత్రాలనయినా పంపవచ్చు వచ్చినవి వచ్చినట్లు ఉత్తమ మయిన ఛాయా చిత్రాలు "ప్రవ్దా" పుటల్లో ప్రచురింపబడుతాయి.

పోటీలో గెలుపొందినవారికి యీ దిగువ విధంగా బహుమతులు యివ్వబడతాయి.

రెండు ప్రథమ బహుమతులు; సోవియట్ పోటీదార్లకు 500 రూబుళ్లు: విదేశీ పోటీదార్లకు సోవియట్ దేశంలో రెండు వారాల పర్యటన.

కాలుగు ద్వితీయ బహుమతులు: ఒక్కొక్కటి 250 రూబుల్లు:

ఎనిమిది తృతీయ బహుమతులు: సోవియట్ పోటీదార్లకు ఒక్కొక్కటి 100 రూబుళ్ళు: విదేశీ పోటీదార్లకు కాలుగు "జనిత్-ఇ" కెమేరాలు.

ఇవిగాకుండా అదనంగా ప్రోత్సాహం కల్పించడానికి ప్రతిమాసం వచ్చే వాటిలో ఉత్తమ మయినవాటికి బహుమతులు యివ్వబడుతాయి.

పోటీ ముగిసిన తర్వాత ఛాయా చిత్రాలు ప్రదర్శన ఒకటి ఏర్పాటు చేయబడుతుంది.

పోటీ ఛాయాచిత్రాలను 18×24కు తక్కువ సైజులోనూ 30×40 సైజులోనైనా తెలుపు. నలుపులో పంపించవచ్చును. (ప్రాధ్యమయితే ప్రతిదానికీ పెగెటివ్‌ను జతచేర్చి పంపడం మంచిది)

పోటీకి పంపబడే ఛాయా చిత్రాలు వచ్చే జనవరు 14/15లోగా మాస్కో ఉతిట్సా ప్రవ్దా, 24, సివా ఎడిటోరియల్ బోర్డుకు పంపించాలి.

కవరుమీద "ఫొటోల పోటీ" అని వ్రాయాలి. పోటీకి పంపబడిన ఛాయా చిత్రాలు తిరిగి పంపబడవు; వ్యాఖ్యలు తెలియచేయబడవు.

బ్రిటన్‌లో కొత్త వైద్య పరిశీలనల కేంద్రం

లండన్, మార్చి 10

అస్కట్ రేసులోని సిల్ వుడ్ పార్క్‌లో కొత్త వైద్య పరిశోధనల కేంద్రం ప్రారంభం కానున్నది. ఇండియా, తదితర ఆసియా దేశాలలో మలేరియా వ్యాధినిర్మూలనకు ప్రపంచ ఆరోగ్య సంస్థ అమలు జరుపుతున్న పథకానికి ఉపయోగపడే పరిశోధనలు ఈ కేంద్రంలో జరుగుతవి.

లండన్ స్కూల్ ఆఫ్ ట్రాపికల్ మెడిసిన్‌లో ఇప్పుడు జరుగుతున్న మలేరియా పరిశోధనలు ఇకముందు ఈ కొత్త కేంద్రంలో జరుగుతవి. రీడింగ్ విశ్వవిద్యాలయంలో ప్రొఫెసర్ గా నియమితులయినఆచార్య సి. జె. డ్రూ విట్టు రూపొందించిన పద్ధతులలో యీ పరిశోధనలు జరుగుతవి. దూర ప్రాచ్యంలో ప్రపంచ ఆరోగ్య సంస్థ నిర్వహించిన మలేరియా దోమల మచ్చులను నిమానంలో యీ కేంద్రానికి తీసుకువచ్చి పరిశీలనలు జరుపుతారు

చారిత్రక ప్రాధాన్యంగల పోస్టల్ స్టాంపు

లండన్, మార్చి 10

ప్రపంచంలో మొదటి అధికారిక ఎయిర్ మెయిల్ సర్వీస్ స్మారక చిహ్నమయిన భారతీయ స్టాంప్ నొకదాన్ని లండన్‌లో ఈనెల నెలం చేయనున్నారు. 1911 ఫిబ్రవరిలో అలహాబాద్‌లో జారీ అయిన స్టాంప్ అది. పశ్చిమ జెర్మన్‌కు చెందిన డాక్టరు ఎర్ నెస్ట్ రాజ్ నేతృత్వంలో ఇదొకటి.

సంయుక్త పరగణాల-యునైటెడ్ ప్రావిన్సెస్-వ్యవసాయ పారిశ్రామిక ప్రదర్శన 1911లో జరిగినప్పుడు ఈ అలహాబాద్ స్టాంప్ విడుదల చేశారు. ఈ స్టాంప్‌లున్న 6 500 జాబులను అలహాబాదునుంచి నైనీ విమానంలో చేరవేశారు. ప్రదర్శన నైనీలో జరిగినది. అలహాబాద్ నుంచి నైనీకి అయిదు మైళ్లు.

జమ్మికుంట పంచాయతి ఉప ఎన్నిక నిలిపివేస్తూ హైకోర్టు ఉత్తర్వు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు మార్చి 10

కరీంనగర్ జిల్లాకు చెందిన జమ్మికుంట గ్రామపంచాయతీలోని మూడవ నియోజకవర్గం ఉప ఎన్నికను నిలుపుదల చేస్తూ న్యాయమూర్తులు శ్రీ బసిరెడ్డి. శ్రీ పాండురంగారావు గత శుక్రవారంనాడు ఉత్తర్వులు జారీ చేసారు.

ఈ ఉపఎన్నిక మార్చి 12వ తేదీన జరగవలసి ఉన్నది.

1964 సంవత్సరపు ఆంధ్రప్రదేశ్ గ్రామ పంచాయతీల సవరణ; చట్టం నిబంధనల ప్రకారం కాను 1960జూన్ 30వ తేదీ వరకు పంచాయతీసభ్యుడుగా ఉండటానికి హక్కు కలదని పూర్వపురపాలక సంఘం సభ్యుడై న శ్రీ లింగాల వైకుంఠం పెట్టుకొన్న రిట్ దరఖాస్తుపై న్యాయమూర్తులు పై విధంగా నిలుపుదల ఉత్తర్వులు ఇచ్చారు.

పిటిషనర్ తరపున శ్రీయుతులు పి. కోదండరామయ్య, ఎమ్. ఆదినారాయణరాజు, ఎమ్. కృష్ణారావు. ఇ.వి. భగీరథరావు వాదించారు.

బ్రిటన్‌లో పరిశ్రమల అభివృద్ధిపై భారత అధికారుల పరిశీలన

లండన్, మార్చి 10

ఇండియాలో పరిశ్రమల అభివృద్ధిలో సంబంధమున్న నలుగురు భారతీయ అధికారులు కాలుగువారాలు బ్రిటన్‌లో పర్యటించి పరిశ్రమల తీరుతెన్నులను పరిశీలించుతున్నారు.

వారి పేర్లు:అస్సామ్ పరిశ్రమలశాఖ రెక్టరు శ్రీ ఎ.డి. అధికారి. మహారాష్ట్ర పరిశ్రమల జాయింట్ డైరెక్టరు శ్రీ పి.ఎ. పట్నిస్. న్యూఢిల్లీ. పారిశ్రామిక అభివృద్ధిశాఖ డైరెక్టర్ జనరల్ ఎన్. వి. సి రావ్. కేంద్ర ప్రభుత్వ పారిశ్రామిక.అభివృద్ధిశాఖ సేవ్యవహారాల కార్యదర్శి శ్రీ ఎల్. జి. మిర్ చందాని.

అస్సామ్‌లో పంచే తేయాకుకు మార్కెట్టు కనిపెట్టడం తన సమస్య అని శ్రీ అధికారి చెప్పారు. రబ్బరు పరిశ్రమలో ఆధునిక పద్ధతులను డాక్టరు రావు పరిశీలిస్తారు. తమ దేశంలో ఉత్పత్తిని ఎక్కువ చేయడానికి ఉపయోగపడే పద్ధతులను తెలుసుకొనడం తమ లక్ష్యమని వీరందరూ అన్నారు.

వియత్నామ్‌కు అదనపు దళాల తరలింపునకై అమెరికా సేనాని సూచన

వాషింగ్టన్‌లో అధికారుల తర్జనభర్జనలు

న్యూయార్క్, మార్చి 10 (ఎ. పి.)

వియత్నామ్‌కు రెండు లక్షలు అరువేల మంది అమెరికన్ సైనికులను అదనంగా పంపాలని జనరల్ విలియమ్ వెస్ట్‌మోర్‌లాండ్ సూచించారనీ ఈ సూచనపై ప్రభుత్వ ఉన్నతవర్గాలలో వాదోపవాదాలు సాగుతున్నాయనీ "న్యూయార్క్ టైమ్స్" పత్రిక నేడు ఒక వార్త ప్రచురించినది.

రక్షణ మంత్రిత్వశాఖకు సంబంధించిన పలువురు రెండవ శ్రేణి అధికారులు, విదేశాంగశాఖకు చెందినకొందరు ఉన్నతాధికారులు జనరల్ వెస్ట్‌మోర్‌లాండ్ ప్రతిపాదనకు వ్యతిరేకించినట్లు ఆ పత్రిక వ్రాసింది.

ఆంధ్ర ధర్మాదాయ సంస్థల మహాసభ ఆహ్వాన సంఘం

విజయవాడ, మార్చి 10

శ్రీ కన్యకాపరమేశ్వరి అన్న పత్రభవనంలో ఆంధ్రప్రదేశ్ ధర్మాదాయ సంస్థల సంఘ కార్యవర్గ సభ. ధర్మాదాయ సంస్థల ప్రతినిధుల సమావేశం శ్రీ కాకరపర్తి భావనారాయణ అధ్యక్షతను ఇటీవల జరిగినది. రాష్ట్ర సంఘ కార్యదర్శి శ్రీ కొంకిమళ్ళ చంద్రశేఖరగుప్త మార్చి 4వ ధర్మాదాయ మంత్రిగారికి సమర్పించిన నివేదిక వివరాలను వివరించారు. ప్రథమాంధ్ర ప్రదేశ్ దేవాదాయ సంస్థల మహాసభ విజయవాడలో మార్చి వెలాఖరులో జరుపుటకు తీర్మానించుచు యీ క్రింది వారిని ఆహ్వాన సంఘముగా ఎన్నుకొనడ మైనది.

అధ్యక్షులు—శ్రీ బయన వీరరాఘవరావు ఉపాధ్యక్షులు:- శ్రీ గుడిపాడ వేణుగోపాల్ శ్రీ కూనల పూర్ణచంద్రరావు కార్యదర్శి:- శ్రీ కొంకిమళ్ళ చంద్రశేఖరగుప్త సంయుక్త కార్యదర్శులు:- శ్రీ టి. యల్. వి. రామారావు. శ్రీ పచ్చిగోళ్ళ సుబ్బారావు శ్రీ గంధి లక్ష్మణస్వామి, శ్రీ సుబ్బారామమూర్తి.

కార్యవర్గ సభ్యులు:- శ్రీ జి.యస్ రాజు, డాక్టర్ టి.వి.యస్. చలపతిరావు. శ్రీ కాకరపర్తి భావనారాయణరావు. శ్రీ పచ్చిపులుసు వెంకట సుబ్బారావు. శ్రీ తేళ్ళపోలు రాజా, శ్రీ నిడుముక్కల శ్రీరామమూర్తి శ్రీ తేళ్ళపోలు భావయ్య. శ్రీ ఆలపాటి రామమూర్తి. శ్రీ మందూరి సుబ్బారావు శ్రీ గుడిపాడ రామారావు శ్రీ తెన్నాప్రగడ కోటంరాజు

జలగర్భంలో నగరాల నిర్మాణావకాశాలు

బ్యూటెక్ (జర్మనీ), మార్చి 10 (యు.పి.ఐ.ఎన్)

ప్రపంచ జనాభా మితి మీరటంతో నివాస సౌకర్యాల సమస్యను సంతృప్తిపరచటానికి పూనుకున్న శాస్త్రజ్ఞులు మానవ నివాసానికిగాను సరికొత్త రాజ్యాలను ఆవిష్కరించవచ్చాగారు. మరో దశాబ్దం గడచేసరికి నదీ గర్భాల్లో, సరస్సుల్లో, సముద్రాలలో నివాస నగరాలే తలెత్తుకాయంటే ఆశ్చర్యపడాల్సిన అవసరంలేదు. నీటి అడుగున నగరాలను నిర్మించటానికిగాను జర్మన్ శాస్త్రజ్ఞులు ప్రణాళికలు. పథకాలు సిద్ధం చేశారు అయితే మరో సమస్య ఎదురైంది. రవాణా సమస్య.

ఇటీవల బ్యూటెక్ (పశ్చిమ జర్మనీకు చెందిన ఓ సంస్థ ఆచార్య గ్లేబర్ పర్యవేక్షణలో తయారుచేసిన రెండు కొత్త రకం చిన్న జలాంతర్గాములు ప్రస్తుత పరిస్థితుల్లో నీటి అడుగున పరిశోధనా కార్యక్రమాల్ని నిర్వహించటానికిగాను శాస్త్రవేత్తల నిమిత్తం రూపొందించబడినా, పై చెప్పిన నీటి అడుగున నగరాల రవాణా సమస్యను పరిష్కరించగలవనట లో సందేహం లేదు ఈ జలాంతర్గాములకు టూర్స్ 60 టూర్స్ 78 అని నామకరణం చేయబడింది.

టూర్స్ 60 లో కెప్టెన్, మరి కొన్నిమంది సుఖంగా ప్రయాణం చేయవచ్చు. నీటి అడుగున ఏ మేరకు గుడుతుందో ఈ జలాంతర్గామికి అమర్చబడిన కొమ్మిది అద్దం కిటికీలోనుండి విడిస్తూ, గంటకు 5.6 నాటు వేగంతో ఏ విధిని మూడున్నర గంటల కాలంగాని. 3 నాటు వేగంతో 21 గంటలుగాని ప్రయాణం చేయవచ్చు ఈ జలాంతర్గామి 2 89 టన్నుల బ్యాటరీ మీద పడగలదు 6 హెచ్. పి ఇంజన్ కలిగి వుంది. ఏ కారణం చేతనైనా ఇంజన్ చెడిపోతే జలాంతర్గామి దానంతటదే నీటి ఉపరితలానికి వచ్చేస్తుంది. టూర్స్ 78 కెపైన మరి అయిదుగురు సుఖంగా ప్రయాణం చేయటానికి నిర్మించబడింది 7.8 మీటర్ల పొడుగు. 12.7 టన్నుల బరువుగల ఈ జలాంతర్గామిలో 16.8 హెచ్. పి. ఎలక్ట్రిక్ ఇంజన్ అమర్చబడి ఉంది. గరిష్ట వేగంలో ఏకబిగిగాని 3 గంటల కాలం కనీస వేగంతో 18 గంటల కాలం దీనిలో ప్రయాణం చేయవచ్చు. ఈ రెండు జలాంతర్గాముల్ని మోటారు బోట్లుగా నీటి ఉపరితలంమీద ఉపయోగించుకోటానికి నీటి అడుగున జలాంతర్గామి మడిగి, తిరిగి లోనప్రవేశించటానికి కావలసిన అదనపు భాగాల్ని తేలికగా అమర్చు కోవచ్చు. వీటి ధరలు 16500 0 288000 మార్కులుఅంటేమామూలుకన్నతరగతి జలాంతర్గామిధరలో సగమున్న మాట

సూర్యుని చిత్రాలు తీసే ఎక్స్‌రే కెమెరా

బాన్, మార్చి 10

ఎక్స్‌రేపరిశోధనలో సూర్యునిఛాయాచిత్రాల్ని తీయటం కోసం ఉత్తర (వెదర్లాండ్స్) లోని స్పేస్ రిసర్చ్ లాబొరేటరీ వారు ప్రత్యేకంగా ఒక కెమెరాను తయారు చేశారు. దీనిలో మామూలు లెన్సుకు బదులు రాగితో తయారు చేయబడిన ప్రత్యేక పైనలెన్స్ ఉపయోగించబడుతుంది. ఈ కెమెరాను రాకెట్ లో అమర్చి న్యూ మెక్సికోలోని అమెరికన్ స్పేస్ రిసర్చ్ వారు చేసిన ప్రయోగం విజయవంతమైంది. రాకెట్ రోదసిలో 120 మైళ్ళు ఎత్తుకు వెళ్లిన అనంతరం, దానిలో అమర్చబడిన ఎక్స్‌రే కెమెరా సూర్యుని ఛాయా చిత్రాల్ని తీసింది. అనంతరం కెమెరాతో గూడా రాకెట్ పారాచ్యూట్ ద్వారా భూమికి సురక్షితంగా దిగివచ్చింది.

పరిశోధనాలయాలకు విద్యుచ్ఛక్తి సరఫరా చేసే చిన్న యంత్రం

లండన్, మార్చి 10

పరిశోధనాలయాలూ, విద్యాసంస్థలు వంటి చోటికి విద్యుచ్ఛక్తిని సరఫరా చేసే చిన్న యూనిట్‌ను బ్రిటన్‌లో ఒక సంస్థ నిర్మించినది. ఖరీదు దాదాపు తక్కువ. 0నుంచి 25 వోల్టుల పద్ధతిలో పనిచేస్తుంది.

దీని పొడవు 7 1/2 అంగుళాలు వెడల్పు 8 1/2 అంగుళాలు; ఎత్తు 6 1/2 అంగుళాలు; బరువు 5 పౌండు పనిచేసేప్పుడు రణగొణధ్వని పుట్టదు.

మరికొన్ని ఆసియా దేశాలకు అమెరికా ఆర్థిక సహాయం

వాషింగ్టన్, మార్చి 10

వచ్చే జూలై నుండి పారిశ్రామికాభివృద్ధి పథకంలో దక్షిణాసియా, సమీప ప్రాచ్య దేశాలకు ఆర్థిక సహాయం హెచ్చింపాలని అమెరికా ప్రభుత్వం సంకల్పించింది. ఈ కార్యక్రమాన్ని ఆమోదించవలసిందిగా ప్రభుత్వం కాంగ్రెసు పార్లమెంటును కోరింది.

అమెరికా అంతర్జాతీయాభివృద్ధి సంస్థ (యు.ఎస్.ఎ.ఐ.డి) అసిస్టెంట్ ఎడ్మినిస్ట్రేటరు మారిస్ జె విలియమ్సు గురువారంనాడు ప్రతినిధుల సభ విదేశీ కాంగ వ్యవహారాల సంఘం ఎదుట దీనిని గురించి సాక్ష్యమిస్తూ ఈ సహాయంలో దాదాపు మూడో 95 శాతాన్ని ఇండియా. పాకిస్తాన్, టర్కీ దేశాలకు లభిస్తుందని చెప్పారు. దీనిలో ప్రతిపాదించిన 70కోట్ల 60 లక్షల డాలర్లలో దాదాపు అంత కూడా అభివృద్ధి ఋణాలకే వినియోగపడుతుందని చెప్పారాయన.

మిగతా సహాయం ఆఫ్ఘనిస్తాన్, జార్డన్, నేపాల్ దేశాలకు లభిస్తుందని తెలిపారు. శ్రీ విలియమ్సు. ఇండియాకు 40 కోట్ల 80 లక్షల డాలర్లు పాకిస్తాన్‌కి 17 కోట్ల 70 లక్షల డాలర్లు టర్కీకి 6 కోట్ల డాలర్లు ఇవ్వబడుతుందన్నారు జార్డన్‌లో పొటాష్ లభించే ప్రదేశాల అభివృద్ధి నిమిత్తం కోటిన్నర డాలర్లు ఇస్తున్నారు.

ఈ నేటి ఖర్చు మీద 24 కోట్ల 18 లక్షల డాలర్లు కోరడం జరిగింది. కాంగ్రెసు విదేశీ సహాయానికి పరిమితులు నిర్ణయించి ఆమోదించవలసి ఉన్నది

ప్రభుత్వ ప్రతిపాదనలను ఆమోదించవలసిందిగా కోరుతూ శ్రీ విలియమ్స్ "అభివృద్ధిని త్వరితగతిని సాగించుకొనటానికి కావలసిన అదనపు నిధులను మనం అందజేస్తాము" అన్నారు.

ఈ దేశాలు అభివృద్ధి పొందిస్తున్నాయని చెప్పారు. శ్రీ విలియమ్స్ గత నవంబర్ నుంచి ఇరాన్‌కి పాకిస్తాన్‌లో కూడిన విదేశీ సహాయం అవసరం తీరిపోయింది.

అమెరికా సహాయం పొందుతున్న దేశాలలో "అభివృద్ధికి దృఢమైన పాతిపదిక ఏర్పడుతున్నది అన్నారాయన.

ఈ దేశాల వ్యవసాయ ఉత్పత్తుల విషయంలో కొత్త ధోరణిని. మరింత స్వేచ్ఛగల మార్కెటు విధానాల ద్వారా ప్రయివేటు రంగానికి ప్రాధాన్యం ఇవ్వటం ద్వారా పారిశ్రామికోత్పత్తులను బలపరిచే ధోరణిని జనాభా నియంత్రణకు జరుగుతున్న గట్టివిశ్వాసిని గురించి ఆయన చెప్పారు.

1969 ఆర్థిక సంవత్సరానికి ప్రతిపాదించిన 70 60 కోట్ల డాలర్లలో 95 శాతం ఇండియా, పాకిస్తాన్, టర్కీలకు ఇస్తారు. ఇది దాదాపుఅంతా కూడా అభివృద్ధి ఋణాలుగా ఉంటుంది ఇండియాకు 40 కోట్ల 80 లక్షల డాలర్లు కేటాయించారు.

ఈ దేశాలకు ఆఫ్ఘనిస్తాన్, నేపాలు దేశాలకు పాంకేతిక సహాయం కొనసాగించాలని కూడా ప్రతిపాదిస్తున్నాము. ముఖ్యరంగాలలో మరింత అధికంగా సహాయపడాలనుకొనటంవల్ల నే ఎక్కువ మొత్తాన్ని కోరుతున్నాము. పాంకేతిక సహాయం నిమిత్తం కోరుతున్న 4.6 కోట్ల డాలర్లలో 1.1 కోటి డాలర్లు ఇండియాకు లభిస్తుంది. భారత వ్యవసాయాభివృద్ధికి. విద్యావ్యాప్తికి, పరిశోధన, పారిశ్రామిక శిక్షణకు పంటల పద్ధతి వేల నీటి విద్యుదుపయోగం గురించి పలహాలు వగైరాలకు వినియోగపడుతుంది

ఇండియాకు ఇచ్చే 40 8 కోట్ల డాలర్ల అభివృద్ధి ఋణాలలో 38.6 కోట్ల డాలర్లు ఎరువుల, పారిశ్రామిక వస్తువుల దిగుమతుల నిమిత్తం వినియోగిస్తారు

ప్రపంచదేశాలు అమెరికాను వెలివేసే ప్రమాదం

న్యూహేవెన్, మార్చి 10 (రాయిటర్)

వియత్నామ్‌లో యుద్ధాన్ని ఇదే విధంగా కొనసాగిస్తే ప్రపంచ దేశాలన్నీ అమెరికాను "వెలివేసే" స్థితి అన్ని దేశాలు యేవగించుకొనే పరిస్థితుందని సెనేటర్ మెక్‌కార్తీ అన్నారు.

ఈ పరిస్థితి ఇదే విధంగా కొనసాగినట్లయితే ప్రపంచ దేశాల దృష్టిలో అమెరికా ఒక పెనుభూత మవుతుందనీ ఆయన అన్నారు.

ప్రెసిడెంట్ జాన్సన్ వియత్నామ్‌లో అవలంబిస్తున్న విధానాలవల్ల ప్రపంచంలో అమెరికా గౌరవ ప్రతిష్ఠలు తగ్గుతున్నాయని ఆయన అన్నారు.

"ప్రపంచంలో అమెరికా గౌరవ ప్రతిష్ఠలను తగ్గుముఖం పట్టేలా చేసే జాన్సన్ విధానాన్ని నేను ఎన్నికైతే మార్చుతాను. ఆయన తన బాధ్యతల్ని పెంచి పోషించడంలో విఫలులైనారు. అయితే నేడు పరిస్థితి భిన్నంగా ఉన్నది. 1960 సంవత్సరం తర్వాత శీతయుద్ధంలో అమెరికా తన ప్రాధాన్యతను కోల్పోవడం ప్రపంచ దేశాలన్నీ

6వ దిగ్విజయ సంయుక్తవారం!

ఆబాలగోపాలం అమితానందంతో చూచి, మళ్లీ మళ్లీ చూడాలనుకుంటున్న అనమాన పౌరాణిక చిత్రం—

మీరూ తప్పక చూడండి!



సదరన్ మూవీటోన్ బ్యానరు కె.ఎమ్.కె.ప్రసాద్ వారి

సతీ అరుంధతి

నటీనటులు: జమున, కాంతారావు, అంజలిదేవి, నిమ్మకాయ, అమరనాథ్, ఉదయకుమార్, బేబి రోజారమణి.

కమల్ హైదరాబాద్ | రీగల్ ఖైరతాబాద్ | నటరాజ్ సికింద్రాబాద్

రోజూ 3 ఆటలు: 2.45, 6.30, 9.30

రామా వరంగల్

శ్రీధర్ మూవీస్ రిలీజ్

ఆఖరి మూడు రోజులు

హృదయాలను కదిలించివేసే ఎంతో స్పష్టచిత్రం



రాజశ్రీ బిడ్డ

పాలమనసులు

ప్రభాత్ - హైదరాబాద్

రోజూ 3 ఆటలు: 2.30, 6.00, 9.30

6వ సంయుక్తవారం

కౌముది వారి మహోజ్వల చిత్రకావ్యం

భార్య

సాగర్ - హైదరాబాద్ | చిత్రాణి - సికింద్రాబాద్

రోజూ 3 ఆటలు: 2.30, 6.15, 9.30

లక్ష్మి - వరంగల్ | శ్రీనివాసమహల్ - ఖమ్మం మెట్

రాజకీయపార్టీల ప్రచార ప్రభావానికి లోనుకావద్దు

విద్యార్థులకు వి. వి. రాజు ఉద్బోధ

(ఆంధ్రభూమి విలేకరి)

వరంగల్, మార్చి 10

వరంగల్ ఆర్ట్స్ సైన్స్ కాలేజి ఆడిటోరియంలో ఈనెల 7న జరిగిన కాకతీయ విద్యార్థుల సమావేశంలో రాష్ట్ర రెవెన్యూ మంత్రి శ్రీ వి. వి. రాజు ప్రసంగిస్తూ దేశంలో అనిశ్చితి పెరిగి పోయిందనీ దాని నితొలగించడానికి వెంటనే చర్యలు గైకొనవలసిన అవసరం ఏర్పడిందనీ అభిప్రాయం పడుగుతుంటే దేశానికి ముప్పుబాటిలుతుందనీ అన్నారు.

అస్సాం, మద్రాసు, లోయాయి మైసూరు, పాండిచ్చేరి లోను తదితర రాష్ట్రాలలోను జరిగిన సంఘటనలను వివరించి అలా పునరావృతం కాకుండా ఉండడానికి కృషి చేయాలని విద్యార్థులను కోరారాయన. రాజకీయ పార్టీల ప్రచార ప్రభావానికి లోనుకావద్దని విద్యార్థులను మంత్రి శ్రీ వి. వి. రాజు కోరారు. దేశప్రజల మనస్సు ప్రవృత్తులలో మార్పు రావలసిన అవసరం ఎంతైనా ఉన్నదన్నారాయన.

రాష్ట్రంలో 10 వేల మంది ఇంజనీరింగ్ పట్టభద్రులు, ఇంజనీరింగ్ డిప్లమాలు పొందినవారు. నిరుద్యోగులుగా ఉన్నారని పెక్కుమంది వ్యవసాయ శాస్త్ర పట్టభద్రులు నిరుద్యోగ సమస్యను ఎదుర్కొంటున్నారని, మంత్రి శ్రీ వి. వి. రాజు తెలిపారు. అర్హత పరీక్షలు సరిగా లేనికారణాన వారికి ఉద్యోగాలు చూడానికి వీలులేకుండా ఉన్నదని అయన అన్నారు. తల్లిదండ్రులకు ఆర్థికంగా తోడ్పడడానికి వారిబరువు బాధ్యతలను తగ్గించడానికి కాయకష్టం చేయాలని కాలేజి విద్యార్థులను కోరారు. ఉద్యోగాలకోసం పట్టణప్రాంతాలలో వెచ్చి ఉండేకన్న వ్యవసాయ రంగాలలో పనిచేయడానికి గ్రామాలకు వెళ్ళడం మంచిది అని వ్యవసాయ శాస్త్ర పట్టభద్రులకు మంత్రి సూచించారు.

సమావేశం ప్రారంభంలో కొడిపియా ప్రభుత్వం ఈనెల 6న అకస్మాత్తుగా ఉరితీసిన ముగురు కొడిపియా దేశభక్తుల వీరస్మరణార్థం కాలేజి విద్యార్థులు ఒక నిమిషం మౌనాన్ని పాటించారు.

విద్యార్థుల సమావేశానికి కాలేజి పిన్సిపాల్ బాదర్ హుసేన్ ఖురేషి అధ్యక్షత వహించారు.

సమావేశానికు హాజరైన ముఖ్యఅతిథికి పట్టణులకు కాలేజి విద్యార్థి సంఘ అధ్యక్షుడు శ్రీ యస్. యస్. వెంకటేశ్వరరావు స్వాగతం చెప్పారు. సంఘ ఉపాధ్యక్షుడు శ్రీ సి. హెచ్. సురేంద్ర రెడ్డి వందన సమర్పణ చేశారు.

వేజ్ బోర్డు అవార్డుల అమలుకు చట్టరీత్యా ప్రాతిపదిక

కార్మిక వ్యవహారాలకమిషన్ ఉపసంఘం సూచన

న్యూఢిల్లీ, మార్చి 10 (యు. ఎన్. ఐ)

వేజ్ బోర్డు అవార్డులను అమలు జరపడానికి కాగడం రీత్యా ప్రాతిపదిక ఏర్పరిచాలని శ్రీ నరేంద్ర గడ్కర్ అధ్యక్షతన ఉన్న కార్మిక వ్యవహారాల జాతీయ కమిషన్ సూచించింది.

కేంద్ర రాష్ట్ర చట్టాలలో వేజ్ బోర్డుల సిఫార్సు అమలుకు వీలుకలిగే విధంగా చేర్పులని ఈకమిషన్ ఏర్పాటు చేసిన కమిటీ సూచించింది.

ఈ కమిటీలో యజమానులు, కార్మికుల ప్రతినిధులు సభ్యులుగా ఉన్నారు.

వేజ్ బోర్డుల నియామకానికి చట్టం అవసరం లేకపోయినా వాటి సిఫార్సులను ప్రభుత్వం ఆమోదించిన పిమ్మట చట్టరీత్యా అమలు జరపవలసినదిగా చేయాలని కమిటీ భావిస్తున్నది.

వేజ్ బోర్డుల ప్రస్తుత సిఫార్సులను ప్రభుత్వ సాధారణంగా ఆమోదించాలనీ మెజారిటీ సిఫార్సుల విషయంలో నిర్ణయం గైకొనేముందు యజమానులు, సిబ్బంది ప్రతినిధులతో సంప్రదించాలని కమిటీ సూచించింది.

ప్రభుత్వం ఆమోదించిన వేజ్ బోర్డు సిఫార్సులు ఇప్పటివలె రెండు సంవత్సరాల పాటు కాక రెండు లేక మూడేండ్ల పాటు మాత్రమే అమలులో ఉండాలి.

మొట్టమొదటి పాసిక్ గ్రంథావిష్కరణ

వాషింగ్టన్, మార్చి 10

ప్రపంచంలో తొలిసారిగా వల్లిమ ఆర్మనీలో ప్లాస్టిక్ కాగితంపై ముద్రించబడిన గ్రంథం కాలుగాకుండా వెల్లడైనట్లు ఇటీవల విడుదల చేయబడ్డాయి రెక్లెట్ స్టెరోవర్ ద్రవ్యముంచి తయారు చేయబడిన ఈ కాగితం తేమను అంటనివ్వదు పరిశోధనారణానికి లోగడు ఇటీవలి వరకూ ఈ ద్రవ్యాన్ని నిమ్నాలలో ప్రేక్షకరిగ్గుకు, శీతలీకరణ విధానంలో నిలవ వుంచబడిన ఆహార పదార్థాలను ప్యాక్ చేయటానికి ఉపయోగించబడింది ఈ కాగితం ధర పత్రికలకు వుపయోగించే మెత్తరకం కాగితం ధరను మించదు సిల్వర్ పోరస్ అనే పేరుతో పిలువబడుతున్న ఈ ప్లాస్టిక్ కాగితం పుస్తక ప్రతిలా నమూనా రంగులలో బహుళ ప్రచారం పొందగల దనటంలో సందేహం లేదు.

నగరంలో నేడు

శ్రీ కృష్ణ సంగీత సాహిత్య ప్రచార సంఘం: అధ్యక్షుడు లక్ష్మీపురం పద్మనాభయ్యగారి ఆధ్యక్షతన సాయంత్రం 6 గంటలకు భగవద్గీత దశమాధ్యాయంపై బ్రహ్మశ్రీ ఆర్. గోపాలకృష్ణయ్య ప్రవచనం.

అణ్వస్త్రేతర దేశాలకు అమెరికా రక్షణ హామీకై చైనా విమర్శ

టోక్యో, మార్చి 10 (యు ఎన్ ఐ)

అణ్వస్త్రేతర రాజ్యాలకు రక్షణకు అమెరికా రక్షణ హామీ నివ్వడం పట్ల పాదన చైనాకు వ్యతిరేకంగా ఉద్దేశించిన చర్యఅని చైనీస్ ప్రతిపక్ష పీపుల్స్ జైలు ఆరోపించింది.

ప్రపంచ ప్రజల విజ్ఞప్తులకు వ్యతిరేకంగా అమెరికా రక్షణలు పన్నుతున్నట్లుగా ఈ ఒప్పందం మరింత రుజువుచేస్తున్నదని అని తెలిపింది.

గతవారం తెహరాన్‌లో ప్రవేశపెట్టిన ఈ పాదనను కొన్ని దేశాలమే అమెరికా అధ్యక్షుడు జాన్సన్ రక్షణకు సూచించారని అని తెలిపింది.

నీటిలో 212 గజాల లోతున పనిచేయడానికి ఉపయోగపడే దుస్తులు

న్యూయార్క్, మార్చి 10

అమెరికన్ డైవర్లు నీటిలో మునిగి పనిచేసే నిపుణులు ముందెవరూ వెళ్లనంతలోతుకు మునిగి పని ఎవరూ ఉండనంతసేపు అక్కడ ఉండి పనిచేశారు. వీరు మెక్సికో సింధుశాఖలో 636 అడుగుల లోతుకు వెళ్లారు. రబ్బర్ దుస్తులు వేసుకుని ఉన్న గోళాకార మందిరంలో వెళి అక్కడ దానివెలుపలికి వచ్చి ఒక నూనె పొరకి మరమ్మతులు చేశారు.

వీరు మూడుసార్లు దాదాపు పదిగంటలసేపు పనిచేశారు. ఇంత సేపూ వీరి దుస్తులలో అమర్చిన హీలియం-ప్రాణవాయువు మిశ్రమం వీరికి ప్రాణాధారం. ఇద్దరుపోయిగా ఉన్నారు. వీరిపేర్లు ఆర్థర్ పామెట్ డైవ్ కేలర్. వీరిది సాన్ ఫ్రాన్సిస్కో నగరం ఈనెలఅనంతరం వీరు ఆయిల్ రిగ్ అనే నిర్మాణ నౌక డెక్ మీద నిలబడి తీసుకొన్నారు. వీరు ఈ నౌక మీద మంచి మొదటిదిగారు. ఈ ప్రదేశం గ్రాండ్ కేమన్ కి 40 మైళ్ళ దూరాన ఉన్నది.

న్యూయార్కులో ఉన్న టపన్ స్టడీస్ సంస్థ హూస్టన్‌లోని ఎస్సో ప్రొడక్ట్స్ రిసర్చ్ సంస్థ కలిసి ఈ ప్రయోగం జరిపాయి మనిషి ఎంత లోతుకు వెళ్లి ఎంతకాలంవరకు ఉండగలడో చూడటం దీని లక్ష్యం.

—:(*):—

సోవియట్ సైనికుల సమాధులపై పూలు వేయరాదని ఉత్తర్వు

వార్సా, మార్చి 10 (టాస్)

చెకోస్లోవేకియా ప్రభుత్వ పరిధిలోని సోవియట్ రాయబార కార్యాలయోద్యోగులు పోస్టర్ విద్యార్థి పోరు ఆర్థర్ డాల్న్ పట్టణాలలోని సోవియట్ సైనికుల సమాధులపై పూలగుచ్ఛాలు వేయటానికి వెళ్ళడానికి చెకోస్లోవేకియా అధికారులు అనుమతి నివ్వలేదని కొద్దిరోజుల క్రితం పెకింగ్ నుంచి వచ్చిన టాస్ వార్త తెలియజేసింది. ఇలా సమాధులు కార్యక్రమం చారులు చెదిరించి ఈ కార్యక్రమాన్ని నిలిపివేయడానికి చెకోస్లోవేకియా అధికారులు ప్రయత్నించారని తెలుస్తున్నదని అర్థమవుతున్నదని సోవియట్ సైనికులకు సమాధులపై పూలు వేయరాదని ఉత్తర్వు

విమాన ప్రమాదంలో ఫ్రెంచి సైన్యాధిపతితో సహా 19 మంది మృతి

పెయిట్ ఎండెనిస్ మార్చి 10 (ఎ. పి. రాయిటర్)

ఫ్రాన్స్ సాయుధదళాల ప్రధాన సేనాధిపతి జనరల్ చార్లెస్ లాలర్, ఆయన భార్య కుమారై తోసహా మొత్తం 19 మంది గతరాత్రి విమాన ప్రమాదంలో మరణించారు.

ఫుడగాస్కర్ సమీపంలోని రీయూనియన్ ద్వీపంలో కొండకు గుద్దుకొని కూలిపోయిన ఆ విమానంలో మొత్తం 20మంది ఉన్నారు.

ఈ ప్రమాదంలో ప్రాణాలతో బతికి బైటపడిన ఒకే ఒక వ్యక్తి ఎయిర్ హోస్టెస్ బతికి ఆమెకు బలమైన గాయాలు తగిలాయి ఆమెను ఆస్పత్రిలో చేర్చారు.

పెంచి సైనిక ఉన్నతాధికారులు పలువురు జనరల్ లాలర్‌తో కలసి అదే విమానంలో ప్రయాణం చేస్తున్నారు.

మృతులలో 12 మంది సైనిక సిబ్బంది.

జనరల్ లాలర్ ఆయన కుటుంబ సభ్యులు, ఇతర పరివారం డి.సి-6తరగతికి చెందిన సైనికవిమానంలో గత రాత్రి ఇక్కడ నుండి పారిస్‌కు బయలుదేరారు. ఇక్కడ నుండి మూడు మైళ్ళ దూరంలో విమానం కొండచరియను ఢీకొని కూలిపోయినది విమానం శిథిలాలు విస్తృత ప్రాంతంలో చెల్లాచెదురుగా పడిఉన్నాయి.

జనరల్ లాలర్లు అధికారహోదాలో మడగాస్కర్ సందర్శించి పారిస్‌కు తిరిగి పోతుండగా ఈ ప్రమాదం సంభవించినది.

అంతర్జాతీయ సభల ప్రతినిధుల సహాయానికి బ్రిటిష్ ఉపచారికలు

లండన్, మార్చి 10

లండన్‌లో జరిగే అంతర్జాతీయ సమావేశాలకు వచ్చే విదేశీ ప్రతినిధులకు ఇకముందు కొంతమంది ఉపచారికలు సహాయపడతారు.

"కాన్ఫరెన్స్ హోస్టెస్" అనే సంఘం కొత్తగా యేర్పాటయినది. వలువలు మాట్లాడగల యువతులు ఈ సంఘంలో సభ్యులు. విదేశీ ప్రతినిధులకు అవసరమయ్యే భోగట్టాలు అందజేయగలరు. ప్రతినిధులకు అవసరమయ్యే వ్యక్తులకు వారే టెలిఫోన్ చేస్తారు; పరిచయం చేస్తారు; అనువాదకులుగా వ్యవహరిస్తారు; హోటళ్లకు టికెట్లు కొని పెడతారు; ప్రతినిధుల భార్యలకు అవసరమయ్యే సహాయపడుతూ అందజేస్తారు.

గుంటూరులో పంచదార కొరత

(ఆంధ్రభూమి విలేకరి)

గుంటూరు, మార్చి 10

ఈ నెల ఆరవతేదీ నుంచి గుంటూరు పౌరులు పంచదార విషయంలో పడరాని పాట్లు పడుతున్నారు అవసరమయిన వారికు పంచదార దొరకడంలేదు. ఇటా ఉన్న వ్యక్తులకు లక్షగా ఇటీయజమాని జీతాన్నిబట్టి ఇస్తున్నారు. రు. 125 జీతమున్నవారికి అరకిలో ఇస్తున్నారు, జీతం తగిగిన కొద్దీ హెచ్చుగా పంచదార ఇస్తున్నారు. నెల జీతాలు లేనివారి పరిస్థితి మరీఘోరంగా తయారయింది. వర్తక వ్యాపారాలు చేసుకొనేవారికి ఒక నెల ఆదాయం పెరగవచ్చు మరొకనెల తగ్గవచ్చు ఈ పరిస్థితులలో వారి బాధలు వర్ణనాతీతంగా ఉన్నవి. ఇవన్నీ ఇలా ఉండగా ఇటీయజమాని జీతం ఇవ్వలేనని తనాన్నారు పిర్జి ఫికేటు ఇవ్వాలట! పోలీసుల్ పర్జి ఫికేటు చూపాలట!

అధికారులు లాడుచున్న ఈ నాటకం చూస్తుంటే బాక్‌లో పంచదారి అమ్మకాన్ని పోలిన హింసమన్నట్టు తెలుస్తున్నది. అంటే లోలోన నాలుగు రూపాయలు పెట్టి పంచదార కొనుక్కోమని ప్రజలకు పరోక్షంగా తెలుపుతున్నారన్న మాట! అధికారులు బాక్ మార్కెట్ దారులు లాలూచీలయిన ఈ పని చేస్తున్నారని తోస్తున్నది. ప్రజల్లో అసంతృప్తి అలజడి పెరిగిపోతున్నది. ఇది ఎప్పుడు పరాయణాలకుస్తుందో చెప్పలేం.

శుక్రవారం 15.3.68 న విడుదల!

పసిపాప ప్రేమపేరిచిన మమత, కారుణ్యాలు ఒక కఠినాత్ముని పరివర్తనగా మార్చివేళాయో చూపించే మహోజ్వల ప్రబోధాత్మక చిత్రం.

విజయ సురేష్ కంబైన్స్

పాపకోసం

నిర్మాత డి. రామానాయుడు దర్శకత్వం బి.విజయ్, కె.సదాశివరావు సంగీతం కె.ఎస్.ప్రకాశరావు

నటీనటులు: దేవిక, జగయ్య, బేబీ రాణి, కృష్ణ, నిర్మల, పద్మనాభం, సత్యనారాయణ, రామదాస్, త్యాగరాజు, ప్రభాకర రెడ్డి, అల్లు రామలింగయ్య, మధుమతి (డాన్సర్)

కమల్ హైదరాబాద్ లక్ష్మి-వరంగల్ | రీగల్ హైదరాబాద్ రమేష్ నిజామాబాద్ | నటరాజ్ సికింద్రాబాద్ శ్రీబాలాజీ-ఖమ్మం

—విజయ రిలీజ్—

జయప్రదమైన 12 వ సంయుక్త వారం:

పద్మశ్రీ యస్. టి. రామారావు నటించిన వినోదమే ప్రధానమైన అపూర్వ హాస్యమయ చిత్రం

నిబంధన ధర్మపత్నీ

దీప - హైదరాబాద్

రోజూ 3 ఆటలు: 2.30, 6.00, 9.30

ఆకాశవాణి

మంగళవారం 12.3.1968

హైదరాబాద్ - ఎ

405.4 మీ [740 కిలోహెర్ట్జ్]
62.50 మీ [4800 కిలోహెర్ట్జ్]
ఉ: 6-30 నుండి 7-45 వరకు
42.02 మీ [7140 కిలోహెర్ట్జ్]
ఉ: 8-00 నుండి 8-30 వరకు
(30.86 మీ 9720 కిలోహెర్ట్జ్)
మ: 11-45 నుండి 12-05 వరకు
మ: 12-30 నుండి 2-30 వరకు
62.50 మీ [4800 కిలోహెర్ట్జ్]
సా: 5-55 నుండి రా: 10-40 వరకు
ఉ: 6-30 వందేమాతరం మంగళధ్వని, వార్యక్రమ వివరణ 6-40 ఆంగ్లములో వార్తలు 6-45 భక్తిరంజని 7-00 తెలుగులో వార్తలు 7-15 విజయవాడవలె 7-45 సూక్తి ముక్తావళి 7-50 బజారు వరలు 8-00 ఆంగ్లములో వార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30 వాతావరణమూచన, ప్రసారసమాప్తి.
మ: 11-45 ఉన్నత పాఠశాలలకు 12-30 కార్మికుల కార్యక్రమము 1-00 వనితావాణి విజయవాడ నుండి రిలే) 1-30 ఆంగ్లములో వార్తలు 1-40 చిత్రసీమ 1-50 తెలుగులో వార్తలు 2-00 వాతావరణ మానవ లలితసంగీతం 2-30 ప్రసార సమాప్తి.
సా: 5-55 స్థానిక ప్రకటనలు 6-00 ఆంగ్లములో వార్తలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 ప్రాంతీయ వార్తలు ఉర్దూ (హైదరాబాద్ కడపటివుమాత్రమే) 6-25 ముఖ్య ప్రకటనలు విరామ సంగీతం 6-30 గ్రామస్థుల రేడియోగోష్ఠి 7-00 తెలుగులో వార్తలు 7-15 తెలుగుపాట 7-30 ప్రాచీన రాజనీతి విశారదులు: తిమ్మరుసు 7-40 విరామ సంగీతం 7-45 రేడియో వార్తావాహిని 8-00 మీరుకోరినపాటలు 8-40 వాద్య గోష్ఠి: నిలయవిద్వాంసులు 9-00 ఆంగ్లములో వార్తలు 9-15 ఢిల్లీనుండి రిలే 9-30 విజయవాడవలె 10-30 ఆంగ్లములో వార్తలు 10-35 హిందీలో వార్తలు 10-40 జనగణమన, ప్రసారసమాప్తి.

కడప

333.3 మీ [900 కిలోహెర్ట్జ్]
సా: 5-55 నుండి రా: 10-40 వరకు

విశాఖపట్నం

282.6 మీ [980 కిలోహెర్ట్జ్]
సా: 5-55 నుండి రా: 10-40 వరకు

హైదరాబాద్ - బి

288 మీ [1040 కిలోహెర్ట్జ్]
మ: 2-00 బాపూరావ్ తోమీ: ఖయాల్ 2-10 ఉర్దూలో వార్తలు 2-20 బాపూరావ్ తోమీ: ఖయాల్ 2-30 స్త్రీల కార్యక్రమము 3-00 ప్రసారసమాప్తి.
సా: 8-00 మరాఠీ కోరికలకు 8-30 బాపూరావ్ తోమీ: ఖయాల్ 9-00 చిత్రతరంగిణి 9-15 ఉర్దూలో వార్తలు 9-30 ఉర్దూలో కార్యక్రమము 10-00 జనగణమన ప్రసారసమాప్తి.

విజయవాడ

357.1 మీ [840 కిలోహెర్ట్జ్]
ఉ: 6-00 వందేమాతరం, సుప్రభాతం: ప్రసార విశేషాలు 6-10 భక్తిరంజని 6-40 ఆంగ్లములో వార్తలు 6-45 సూక్తిముక్తావళి 6-50 బజారు వరలు 6-55 విరామ సంగీతం 7-00 తెలుగులో వార్తలు 7-15 కె. లక్ష్మి వాతాయణ స్త్రీ: వయొలిన్ 7-45 సంగీత శిక్షణ 8-00 ఆంగ్లములో వార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30 ప్రసార సమాప్తి.
మ: 11-45 ఉన్నత పాఠశాలలకు (హైదరాబాద్ నుండి రిలే) 12-05 ప్రసార సమాప్తి.
మ: 12 30 కార్మికులకార్యక్రమం (హైదరాబాద్ నుండి రిలే) 1-00 వనితావాణి స్త్రీల కార్యక్రమం 1-30 ఆంగ్లములో వార్తలు 1-40 హిందీలో వార్తలు 1-50 తెలుగులో వార్తలు 2-00 వాతావరణ మానవ, 2-01 చిత్రతరంగిణి ఫిల్మ్ సంగీతం 2-30 ప్రసార సమాప్తి.
సా: 5-55 స్థానిక ప్రకటనలు 6-00 ఆంగ్లములో వార్తలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 పురాణ కాలక్షేపం (భాగవతముమండి) 6-30 చిత్రతరంగిణి-ఫిల్మ్ సంగీతం 7-00 తెలుగులో వార్తలు 7-15 సంటిసీమలు 7-45 రేడియో వార్తావాహిని (హైదరాబాద్ నుండి రిలే) 8-00 లలిత సంగీతం 8-15 స్మృతి సమ్మత ధర్మాలు ప్రసంగం 8-30 ఢిల్లీ నుండి రిలే 8-40 ప్రాదేశిక సంగీతం 9-00 ఆంగ్లములో వార్తలు 9-15 ఢిల్లీనుండి రిలే 9-30 పితాశ్యాణం హరికథ 10-30 ఆంగ్లములో వార్తలు 10-35 జనగణమన, ప్రసార సమాప్తి.

నేడే చూడండి | నేడే చూడండి

నవ్యానుభూతులను రుచి చూపించే విమర్శ ఇతివృత్తం—

వెలమ పిక్చర్స్ సమర్పించు శరత్‌చంద్రుని అమరకావ్యం

"మరుమల్లి"

నరేంద్ర, మీనాక్షి, లలితాపవార్, బిపిన్ గుప్త, మాస్టర్ రవి

దర్శకత్వం హృషీకేశ్ ముఖర్జీ | సంగీతం హేమంత్ కుమార్

రాయల్ - హైదరాబాద్ | మినర్వా - సికింద్రాబాద్

రోజూ 3 ఆటలు: 2.30, 6.30, 9.30

రాజశ్రీ పిక్చర్స్ (ప్రైవేట్ లిమిటెడ్) రిలీజ్

తనప్రాణాలకెట్టుతెగుమారయి ఒకవిద్యార్థిని యొక్కప్రాణాలు పాంచినప్పుడు సహవిద్యార్థులచే హేళన చేయబడిన బ్రహ్మచారి రామకృష్ణ!

పద్మశ్రీ అక్కినేని నాగేశ్వరరావు నటించిన ప్రసాద్ ఆర్ట్ పిక్చర్స్ వారి



బ్రహ్మచారి

నిర్మాత ఎం.బి.సుబ్బారావు దర్శకుడు తాతినేని రామారావు

నమయుగ

విశాలాంధ్రలో విజయవిహారం చేస్తున్న చిత్రం

అశోక్ | అంజలి | శ్రీనివాస్

హైదరాబాద్ | సికింద్రాబాద్ | వరంగల్

ఆటల సమయాలు: మ: 2.30, 6.00, 9.30 | ఆటల సమయాలు: మ: 2.15, 6.00, 9.30

Printed by K. R. Pattabhiram, B.A., for the Proprietors of the Deccan Chronicle Press, 36, Sarojini Devi Road, Secunderabad. Managing Editor & Publisher, K. R. Nandaopal, L.M.E.E. Editor: Gora Sastry.